# బైబిలు ధ్యాన పఠనములు

## స్వస్థత పరిచర్య ఆదివారము

## 6-12 ఫిబ్రవరి, 2012



### CMAI ప్రార్థన దినము

### ఫిబ్రవరి 8, 2012

### స్వస్థత పరిచర్య ఆదివారము

### ఫిబ్రవరి 12, 2012

# పరివర్తనా పూరిత జీవితాలు


Please write to :

**THE GENERAL SECRETARY**

Christian Medical Association of India

Plot No. 2, A-3, Local Shopping Centre

Jankapur, New Delhi - 110 058

e-mail : cmai@cmai.org

## పరివర్తన / మార్పు అనగా నేమి ?

"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందండి. "

రోమీయులకు 12:2

బైబిలు గ్రంధములో పరివర్తననగా ఏమిటని తెలిసికొనుటకూ, ఏది పరివర్తనో కాదో అని గ్రహించుట తప్పనిసరి. మార్పు అది పరివర్తనలో ఒక భాగము మాత్రమే. మన చుట్టూ ఉన్న పరిస్థితుల దృష్ట్యా వస్త్రధారణ, పేర్లు కలిగియుండుట మానవతత్వము. బైబిలు బోధకు విరుద్ధముగానున్న పరివర్తన ఈలోక మర్యాదను అనుసరించుటయే.

రూపాంతరములో రూపము మారినప్పటికీ, పవరివర్తన, రూపాంతరము యొక్క అంతర్యస్థితి ఒకటే అయినప్పటికి పరివర్తన రూపాంతరము కానేరదు. ఉదాహరణగా మన స్థితిగతులు, స్థాయి, వైఖరి తరమగ మారుట.

ఒక వ్యక్తి యొక్క అంతర్యములో లేక మనస్సులో కల్గు మార్పే యధార్థమైన పరివర్తన. మన ఆలోచన, ప్రవర్తన శరీర క్రియల ద్వారా బహిర్గతమగును. ఎందుకనిన మనస్సు అన్ని ఆలోచనలకు మూలము. పౌలు మాటలలో ఇదియే పరివర్తనకు రుజువు. పరివర్తన / నూతనపర్చబడిన మనస్సు శరీరక్రియలను ప్రభావితము చేయును. దైవ చిత్తమునకు, ఇతరులకు అనుకూలమైన సంబంధ బాంధ్యములకు మనస్సు మారి నూతనముగుట సాధ్యమే. దైవ చిత్తము పరివర్తనకు కొలతబద్ద మరియు మానవ సత్సంబంధములకు మూలము. రోమీయులకు వ్రాసిన పత్రిక 12వ అధ్యయము 3వ వచనము మొదలు ఈ సంబంధమును గూర్చిన వివరణ యివ్వబడినది. ప్రాముఖ్యమైన తలంపులేవగా : తనకంటే ఇతరులు గొప్పవారని, ఇతరుల తలాంతులను అంగీకరించి గౌరవించుట, మంచిని ప్రేమించి చెడును అసహ్యించుకొనుట, దేవుని మహిమ పర్చుచు, ప్రార్థన పూర్వకముగా దేవుని మీద ఆధారపడుట.

రెండవ వచనములో తెల్పిన రీతిగ ఈ పరివర్తన యొక్క ఫలితమే యదార్థమైన ఆరాధన. అది పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగము. పాపపు ఏలుబడిలో ఉన్నంతకాలము శరీరము మృతమే. పాపమును పాతి పెట్టినపుడే శరీరమును సజీవయాగము సమర్పించగలము. జీవము కల్గిన శరీరమే పరిశుద్ధమైనదిగా పరిగణించబడును. దైవ విలువలను పాటించువాడు తప్ప ఎన్ని సుగుణములున్నను దేవునికి ప్రీతి పాత్రుడుగ నుండుటకు వీలుపడదు. యదార్థమై ఆరాధన జరుగుచోటునే వాస్తవముగ పరివర్తన ఫలింపవీలగును.

చర్చ కొరకు ప్రశ్నలు
దైవ చిత్తమైన పరివర్తనకు ఆటంకపరచునవి ఏవి ?
ప్రార్థన : దేవా, దైనందిన జీవితములో నామమాత్రపు మార్పునకు కాక వాస్తవమైన పరివర్తనకు నడిపించుము. ఆమెన్.

## నేటి ఆరోగ్య సంరక్షణలో పరివర్తనా పూరిత విలువలు

"తన మహిమతో మనుష్య కుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలను వచ్చునప్పుడు ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగు చేయబడుదురు, గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరు పరచునట్లు ఆయన వారిని వేరు పరచి తన కుడివైపు గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును.

పరి. మత్తయి 25:31-33

దేవుడు మానవుని తన పోలిక చొప్పున సృజించెనను సత్యమును బైబిలు గ్రంథము తెల్పుచున్నది. దేవుడు సృష్టికర్త. సృష్టి దేవుని మిక్కుటమైన ప్రేమను సూచించుచున్నది. ఆయన ప్రేమమయుడు. ఆయనకు మానవుని పట్ల నున్న ప్రేమకు సూచనగా తన స్వంత కుమారుని మరణమున కప్పగించి సమస్త మానవాళికి విడుదల ననుగ్రహించెను.

సువార్త భాగములో దైవ రాజ్యపు విలువలను యేసుక్రీస్తు ప్రభువు స్పష్టముగా తెలియజేయుచున్నాడు. అదేమనగా, మనము తోటి మానవులను ప్రేమించి సంరక్షించుటలో మనవంతు కృషి సల్పుటకు మనలను ఏర్పరచుకొనెను.

ఆరోగ్య సంరక్షణా వృత్తి మనకు ఇతరుల ఎడల తీసుకొనవలసినట్టి శ్రమబద్ధాపూరితమైన అవకాశాన్ని కల్గించును. మానవత చాటు చరిత్ర / వ్యక్తిగతమైన చరిత్రలకు పాశ్చాత్య లౌకిక నాగరికత కొంత కొరతబడినందున సహజమైన అంతర్గత మానవ జీవితము భూతలము పై పొందుటకు కొంత కృషి అవసరము. మన నాగరికతలో కూడా ఐహికమైన వాంఛలు పెరుగుట వలన విలువలు, వ్యక్తులకు ఉండవలసినటువంటి స్థాయిని మనము మరచిపోవుచున్నాము. ఆరోగ్య పరిరక్షణ పరిధిలో కూడ నగదు పూరితమైన పురస్కారాలు, ఉన్నత పదవులు, అధికార వాంఛలు అటు పై వ్యక్తిగత లాభములు అనునవి కూడ ఎంతగానో సమ్మోహన అస్త్రములవలె పనిచేయుచున్నవి, ఒక వ్యాధిగ్రస్తుడు పడుచున్నటువంటి వ్యాధి పీడితము అనునది మనకు ఉద్యోగము పొందుటకు మరియు ధనార్జనకు దోహదము కల్పించుచున్నది. ప్రయోగశాలలో పరీక్షించుటకుగాను మరియు ఊహాత్మకమైనటువంటి సంశయములను నివారించుకొనుటకుగాను అనెడు నెపములతో నైతిక విలువలు అన్ని సమయములలోను పతన మౌతూనే ఉన్నవి. ఈ పరిస్థితిని ఏ విధముగ మార్చగలము? ఏ విధముగా ఈ పద్ధతిని రూపుమాపగలము? దేవుని వాక్యము మీద ఆధారపడి ఆయన విధులను అనుసరించినపుడు మాత్రమే ఇది సాధ్యమగును.

క్రీస్తు ప్రభువు యొక్క మూర్తిమత్వమును ఈ భూమి మీద ప్రతిబింబింపచేయుట ద్వారానే అది సాధ్యము. ఆయన కృపా కనికరములను కోర్టిగా మాత్రమే మనము పొందగలము. మనము ఆయనకు శిష్యులమైన, స్వస్థత పరిచర్య అన్ని రంగంలో ప్రేమ, సంరక్షణ అను నాగరికతను నూతనమైన రీతిలో పరిచయము చేయుచు ఉన్నతమైన నైతిక విలువలను పాటించవలెను.

చర్చ కొరకై ప్రశ్నలు

1. స్వస్థత పరిచర్య సేవలో నున్న వెదు ఏమిటి ?

2. ఈ స్వస్థత పరిచర్య మన దేశములోని వ్యాధిగ్రస్తులకందరికి అందుబాటులో ఉండునను అభయము ఏలాగు / ఏరీతిలో యివ్వగలము ?

ప్రార్థన : ప్రేమ కనికరము కల్గిన మా దేవా, మా మాటలలో, చేతలలో నీ ప్రేమ, కనికరముల యొక్క అవసరతలను తెల్పుటకు మమ్ములను ఆయత్తపరచుము. ఆమెన్.

## క్రైస్తవ వైద్యశాలలు పరివర్తనకు మార్గదర్శకములు

"ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. మీరు బహుగా ఫలించుటవలన నాతండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.

పరి. యోహాను 15:5,8

యేసు ప్రభువు సన్నిధికాంక్షించి పరివర్తన చెందిన వారిని గూర్చి సువార్తలలో ప్రస్తావించబడినది. ఉదాహరణముగ, మత్తయి, పేతురు, జక్కయ్య మరియు పౌలు. బేతెస్థ కోనేటివద్ద నిరాశతో ఉన్న పక్షవాతము గల్గిన వ్యాధిగ్రస్తుడు లేచి, నడచుట. రక్తస్రావముతో బాధపడుచున్నా స్వస్థత నొంది కృతజ్ఞత తెల్పుట. క్రీస్తు ప్రభువుతో వ్యక్తిగత సంభాషణ ద్వారా మార్పుచెందిన 5గురిని భర్తలుగా పొందిన సమరయస్త్రీ తన జీవితములో పరివర్తన చెందుటయేగాక తన ప్రజలలో కూడ పరివర్తన తెచ్చుటకు కారకురాలైనది. ఒక గ్రుడ్డి భిక్షకుడు చక్కని చూపు పొందుట.

జీవితములను పరిపూర్ణముగా మార్చు యేసు క్రీస్తు ప్రభువు :

వాక్యము శరీర ధారియాయెనను వాస్తవికతను స్పష్టముగ తెలియజేయుటకును, దైవరాజ్యపు సూచనలు ఎత్తి చూపుటకును క్రైస్తవ వైద్యశాలలు స్థాపించబడినవి. వ్యాధిబాధలకు గురియై పతనావస్థ స్థితిలో, భయకంపితులై ఉన్న ప్రజలు మన యొద్దకు వచ్చుచున్నారు. వారి బాధలలో పాలివంపులు కల్గియుండుటకు దేవుడు తన పరిచర్యక మనలను ఏర్పరచుకొనెను మరియు వారి బాధ, భారము నుండి విడుద పొంది ఆరోగ్యవంతులుగాను, మంచి స్థితిలోను వారు వారి గృహములకు వెళ్ళుటే మన బాధ్యతయై యున్నది. జీర్ణకోశ వ్యాధిగ్రస్తుడు తన ఇంటికి వెళ్ళి ఇంకు లేకుండ ఆహారము పుచ్చుకొనుట. మలేరియా జ్వరముతో బాధపడుచున్న బిడ్డ పూర్తిగా కోలుకొని పాఠశాలకు వెళ్ళుట. అన్ని వైద్యశాలలు చికిత్సను జరిపించుచున్నవి. అయితే క్రైస్తవ వైద్యశాలలో చికిత్స ఒక శాస్త్రీయ పరిశోధనకో లేక వ్యాపారమునకో కాదు. వైద్య సేవ క్రైస్తవ వైద్యశాలలో పనిచేయువారికి ఒక ఆరాధన, ఒక పిలుపు, దైవ ప్రేమను తెల్పు సాధనము ఆ తరువాత ఒక వృత్తి.

పరివర్తన కలుగజేయువాడు యేసుప్రభువే, మనము కాదు. అయితే మనము ఆయన చేతులుగాను, పాదములుగాను, ఆయన ప్రేమను పంచువారముగాను మార్పునకు యిష్టపడులాగున మనయొద్దకు వచ్చు వారిలో స్పందన కల్గచేయవలెను. ద్రాక్షతీగెలవలె క్రైస్తవ వైద్యశాలలు ఆయనలోని భాగముగ నెలరారువలెను. అప్పుడే మానసిక వత్తిడిలతో, శారీరక రుగ్మతలతో మన యొద్దకు వచ్చువారు క్రీస్తుని మనలో చూడగలరు. ఇది వ్యాధి గ్రస్తులకు వాక్యము బోధించుటనికాదు. వాక్యము శరీరధారియై మన వైద్యశాలలో నివసించవలెను. అప్పుడే ప్రజలు ఆయన మహిమను చూడగలరు. అప్పుడే మన వైద్యశాలలు, వైద్యశాలల సిబ్బంది. విద్యార్థులకు మరియు పరిసర సమాజాములవారికి పరివర్తనకు మార్గదర్శకములుగును.

చర్చకొరకై ప్రశ్నలు :

మీరు కోరే మార్పు మొదట మీలో కన్పించవలెను అని గాంధీజీగారు కూడ సెలవిచ్చిరి. దీని భావమును సంఘములు మరియు సంస్థలు ఏలాగు గ్రహించగలవు ?

ప్రార్ధన : ఓ ప్రభువా, మా సంఘములు, పాఠశాలలు, మరియు వైద్యశాలలు నీ ప్రేమకు మార్గదర్శకములుగ ఉండుటకు మరియు మా దేశములో గొప్ప పరివర్తనకు మాలో నీవే పరివర్తనకు చెందు మనస్సును, కోరికను పుట్టించమని ప్రార్ధించుచున్నాము. ఆమెన్.

నాల్గవ దినము : బేస్తవారము | పరి. మార్కు 2:1-12

## ఆరోగ్య పరిరక్షణకై సాంఘికపరమైన ఆటంకముల నుండి పరివర్తన

"చాలామంది కూడియున్నందున వారాయన యొద్దకు చేరలేక, ఆయన యున్న చోటికి పైగా ఇంటి కప్పు విప్పి, సందు చేసి పక్షవాయువు గలవానిని పరుపుతోనే దింపిరి (4వ)." పరి. మార్కు 2:4

ఈ పక్ష వాయువు గలవాడు విధిలేక శారీరక, మానసిక లేక సామాజిక బలహీనతలకు గురియై ఇతరుల మీద పరిపూర్ణముగ ఆధారపడువారికి మరియు పలు రకములైన బాధలకు, వ్యాధులకు గురియైన వారికి ప్రాతినిధ్యము వహించుచున్నాడు. క్రీస్తు ప్రభువు స్వస్థ పరిచిన అనేక మంది సామాజిక, ఆర్థిక స్తోమత లేక అనాగరికత అనెడి ఆటంకములను వారి స్వస్థత కొరకు ఎదుర్కొనిన వారే. ఈ ఆటంకములు నేటికి మన సమాజములలో కొనసాగుచున్నవి.

ఈ సామాజిక ఆటంకములను అధిగమించుటకు నలుగురు స్నేహితుల స్పందనను పరివర్తనకు మాదిరిగా పరిగణించవచ్చును.

1. నిస్సహాయస్థితిలోని స్నేహితుని పట్ల వారికున్న ఆలోచన / చింత చక్కగ చూపబడినది / ప్రదర్శింపబడినది.
2. స్వస్థపరుచు శక్తిగల యేసు క్రీస్తు ప్రభువు అందుబాటులో ఉండగ వారి స్నేహితుని అవశ్యకతను గుర్తించి వానిని యేసునొద్దకు తెచ్చుటకు చక్కటి సమయస్ఫూర్తి ప్రదర్శించిరి.
3. స్వస్థత లభించు స్థలమునకు / చోటుకు వారి స్నేహితుని మోసికొని వచ్చుటకు చొరవచూపిరి.
4. జనముల గుంపు అను ఆటంకమున్నప్పటికి సృజనాత్మకమైన ఆలోచనతో అపాయమును లెక్క చేయని సాహసము చూపిరి.
5. యేసు ప్రభువు వారి విశ్వాసమును చూచెను. పక్షవాయువుగల వాని విశ్వాసమును గూర్చి వ్రాయబడలేదు. స్వస్థత లభ్యమగు స్థలమునకు బాధలలోనున్న వారిని తెచ్చు ప్రయత్నములు దేవునియందలి మన విశ్వాసము వెల్లడి చేయుటయేగాక, వారి శారీరక బలహీనతల నుండి పరిపూర్ణమైన విడుదలనొంది, పరివర్తన కూడ చెందుటకు దోహదపడును.
6. వారి మధ్యనున్న వ్యాధిగ్రస్తుల పట్ల నలుగురి స్నేహితులు స్పందన మరియు ప్రేమ, దయ, సంరక్షణను ప్రదర్శించిన విధము పరివర్తన చెందిన సమాజమునకు చిహ్నమైయున్నది.
7. క్రీస్తు ప్రభుని వెంబడించువారు వారి పరిసర ప్రాంతములలో ఉన్న వారి అక్కరలను గుర్తించి, సేవను ప్రేమ పూర్వకముగా కొనసాగించి నట్లయిన సంఘముగా సామాజిక అడ్డంకులను తొలగించి స్వస్థత వారికి అందుబాటులో నుంచుటకు వీలగును.

చర్చ కొరకు ప్రశ్నలు

1. ఆ నలుగురి స్నేహితులలో మీరు ఒకరిగా ఊహించుకొని ఇంటి కప్పు విప్పి నీ స్నేహితుని దింపు సాహస కార్యమునకు నీలో కల్గు పరిణామమేమి?
2. పేదవారికి నీ దేశములో ఆరోగ్య పరిరక్షణకు వీలులేకుండ చేయు ఆటంకములను తలంచి, ఆ ఆటంకములను తొలిగించుటలోనే సంఘము నీవున్న సమాజములోని ప్రజల పాత్ర ఏమిటి?

ప్రార్థన : ప్రభువా, మా ఉదాసీనతవలన ఇతరుల అవసరతలను గుర్తించక, నీ స్వస్థత ప్రభావము, మన్నింపునకు ఆశతో ఎదురుచూచుచుండు వారికి ఆటంకముగా ఉండినామని ఒప్పుకొనుచున్నాము. మమ్ములను క్షమించి ఆ నలుగురి స్నేహితులు వలె ఉండుటకు సహాయము చేయుము. అవసరతలోనున్న ప్రజలకు ధైర్య సాహసములతో సేవనందించుటకు మా సంఘమును బలపర్చుము. ఆమెన్.

## పరివర్తనే ఒక మహత్తర శక్తిదాయకము

"నీవు సిలోయము కోనేటికి వెళ్ళి అందులో కడుగుకొనుమని చెప్పెను. సిలోయము మాటకు పంపబడిన వాడని అర్థము. వాడు వెళ్ళి కడుగుకొని చూపులగవాడై వచ్చెను. "

పరి. యోహాను 9:7

మద్యపాన వ్యసనమునకు లోనై ఉద్యోగము కోల్పోయిన వ్యక్తిని నేనెరుగుదును. ఆ వ్యక్తి ఆటలలో ప్రవీణుడు. ఉద్యోగము పోయిన కొద్దిపాటి కాలమున ఆత్మహత్యే శరణ్యమనే ఆలోచనతో గురి, లక్ష్యము లేక వీధులలో తిరుగుచున్న కొంత మంది యౌవనస్థులను కలిసెను. ఆత్మహత్య అనే తలంపుతో సతమతమౌతున్న తనకు ఒకవేళ తను ఆటల తర్ఫీదు కార్యక్రమము చేపట్టినచో ఈ యౌవనస్థులు సరియైన రీతిలో స్పందిస్తారా అనే ఆలోచన తనమదిలో మెదిలినది. అతను ఒక చిరు ప్రయత్నముగ ఆట స్థలమును ఆధారము చేసుకొని యౌవన బాలురకు ఉపయోగకరమైన ఆటలయందు, పరుగు పందెములయందు తర్ఫీదు మొదలుపెట్టెను. ఆ ప్రయోగము తనలో పరివర్తన కల్గించుటయేగాక, అనేకమంది యౌవనస్థుల జీవితములు పరివర్తన చెంది శక్తిమంతులుగ మారుటకు వీలు కల్పించెను.

పరివర్తన చెందినవారే ఇతరులలో పరివర్తన కల్గించి బలవంతులుగ మార్చగలరు. యోహాను సువార్త 9వ అధ్యాయమునలో యేసు ప్రభువు ఒక గ్రుడ్డి భిక్షకుని ఎదుర్కొనెను. ఇతడు తన జీవన భృతికి యితరుల మీద ఆధారపడి వారిచ్చు భిక్షముతో జీవించువాడు. 7వ దినములో యేసు ప్రభువు వానిని సిలోయము కోనేటికి వెళ్ళి కడుగుకొనుము అని చెప్పినప్పుడు. తడబడుతూ (గ్రుడ్డివాడుగ) వెళ్ళి చూపుగల వాడై వచ్చుట (చక్కగ నడచి) ఈ గ్రుడ్డివాడు చూపుతో కూడా సూక్ష్మదృష్టి అనగా అంతర్దృష్టి పొందెను. అతడు పరివర్తన మరియు బలమును పొందెను. రోడ్డు ప్రక్కన తడుముకొనుచు నడుచుచున్న వ్యక్తి సమాజములోని కీలకమైన వ్యక్తులచే గుర్తింపు పొంది వారితో సంభాషించు అవకాశము పొందెను. 17వ వచనములో యేసుక్రీస్తు ప్రభువు ఒక ప్రవక్త అని ప్రకటించుటయేగాక 38 వచనములో ఆయనను దేవునిగా ఆరాధించెను. త్యజీకరింపబడినవాడు అంగీకరింపబడెను. ఈ పరివర్తన కార్యము పరిసయ్యుల సమక్షంలో జరిగినను వారిలోనున్న గ్రుడ్డి తనము (అవగాహన లోపము) బహిర్గతమాయెను.

చర్చకై ప్రశ్నలు :

మన మధ్యలో ఈ లాటి పరివర్తనా కార్యములు చోటుచేసికొన్నను మనము పరిసయ్యులవలె 'ఏ విధముగ' మరియు 'ఎందుకు' అను ప్రశ్నలతో కాలయాపన చేయుచు ఆ గొప్ప క్రియను గుర్తించక మరచుచున్నామా ?

ప్రార్థన : ప్రభువా, పరివర్తన అనునది నీ కృపాయుక్తకార్యము. మా మధ్య జరుగుచున్న ఆ కృపా కార్యమును చూచుటకు మాకు దృష్టిని అనుగ్రహించుము దేవా! ఆమేన్.

 పరి. లూకా 8:43-48

## స్వస్థత పరిచర్యకు స్వయం పరివర్తనే అవసరము

"అందుకాయన - కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థ పరచెను, సమాధానము గల దానవై పొమ్మని ఆమెతో చెప్పెను.

పరి. లూకా 8:48

గత ఐదు రోజుల మన ధ్యానపు ఫలితమేమనగా? ఆరోగ్య సంబంధమైన సమస్యలను మాత్రమే పరిష్కారము చేయుటయేకాక, ప్రజలు ఎదుర్కొనుచున్న సాంఘిక దురాచారాలను అవగాహన చేసుకొని రూపుమాపుటకు స్పందించవలెను. యేసుక్రీస్తు ప్రభువు ఆ స్త్రీ వ్యాధి వల్ల ఉన్న మచ్చను / నిందను తొలగించుటకై ఆమెకు కల్గిన స్వస్థతను బాహాట పరిచెను. మనము ఆటంకములను ఎదుర్కొనువారి వేదనను విన్నప్పుడే ఆ ఆటంకములను గూర్చిన అవగాహన కల్గును.

శక్తిని పొందుట పరివర్తనలోని భాగమే. వైద్య వృత్తిని చేపట్టినవారు ఔషధములు మరియు స్వస్థత మించి వారికి సహాయపడవలెను. అనగా, ప్రేమ, ఆదరణతో కూడిన మీ పరిచర్య వారిని సమాజములో గౌరవ ప్రదముగా జీవించుటకు బలోపేతము చేయవలెను. గతములో ఆ స్త్రీ సమాజములో ఎదుర్కొన్న వ్యతిరేకతలను, అవమానములను అధిగమించి విశ్వాసముతో ముందుకు సాగుటకు అందరి ఎదుట మన ప్రభువు ఆ స్త్రీని గుర్తించిన విధానము ఆ స్త్రీకి బలమును, ధైర్యము కల్గించెను.

స్వస్థత పరిచర్యలో, వైద్య వృత్తిని చేపట్టినవారు వారి పనులలో వారిపట్లనున్న దైవ ప్రేమను ఇతరులు చూడగల్గునట్లు పరివర్తనకు మార్గదర్శకములుగ ఉండవలెను. వ్యాపారదృష్టి అధికముగుచున్న గనుక ప్రజల ఆర్థిక పరమైన స్తోమతను బట్టిగాక వారి అవసరతను దృష్టిలో ఉంచుకొని చికిత్స చేయవలెనని కోరుచున్నారు.

ఆరోగ్య పరిరక్షణలో పతనమౌతున్న విలువలను త్రిప్పికొట్టి / మార్చి ఆ విలువలను కాపాడుటలో సన్నద్ధులు కావలెను.

మన జీవితములలో పరివర్తన కల్గవలెనని, క్రీస్తు ప్రభుని వెంబడించు స్థితికి మనము ఎదుగువలెను. మనలో పరివర్తన గల్గునట్లు మన నడవడి, ఆలోచనలు, పనులు మార్పునొంది, ఇతరులను పరామర్శించుటలో సరియైన అవగాహన కల్గి, సామాజిక ఆటంకముల వలన ఇబ్బందులకు గురియైన ప్రజల సమస్యలను నుండి వారికి ఉపశమనము కలుగచేయవలెను.

చర్చకొరకై ప్రశ్నలు :

1. అంతర్గత మార్పునకు నేను ఏ చర్యలు తీసికొనవలెను ?
2. ఈ పరివర్తనకు సాదృశ్యముగా ప్రప్రథమముగా నేను చేయవలసినదేది ?

ప్రార్థన ప్రియ ప్రభువా, నీ పిలుపు మాకు ఉత్తేజము కలిగించుచున్నది. మాలోని లోటును గుర్తించి పరివర్తనకై ప్రయాసపడునట్లు మాకు సహాయము చేయుము. మాచుట్టూనున్న సమాజములో వాస్తవ పరిస్థితులకు సరియైన రీతిలో జంకులేక స్పందించుటకు మాకు కృపననుగ్రహించుము. ఆమేన్.

ఒక కాగితమును వివిధ మడతలు ఏర్పరచి అందమైనట్టి రూపమును లేదా కంటికి ఇంపానట్లుగను అమర్చినట్టి కళను జపాన్ దేశస్థులు 'ఓరిగమి' అందురు.

Origami is the Japanese art of folding paper into decorative shapes and figures. The image on this year's Healing Ministry poster depicts how dull, ordinary, paper could be transformed into objects of beauty and grace. You too can learn the art of origami. Read on.




Learn more from:
http://www.origami-instructions.com/origami-animals-instructions.html
http://www.fishgoth.com/origami/anidiag.html
http://www.origami-fun.com/origami-animals.html